## <u>ఎస్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేది.**13.08.2024**

## ఎస్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో U/s 163 భారతీయ నాగరిక్ సురక్ష సంహిత -2023 (BNSS) (144 (2) Cr.P.C) క్రింద నిషేధాజ్ఞలు అమలు

ఎస్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మరియు సజావుగా శాంతిభద్రతలు కాపాడటానికి పోలీస్ కమిషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ది.13.08.2024వ తేదీ నుండి ది.01.10.2024వ తేదీ వరకు U/s 163 భారతీయ నాగరిక సురక్ష సహిత -2023 (BNSS) (144 (2) Cr.P.C) క్రింద నిషేధాజ్ఞలు విధించడం జరిగింది.

నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధిలోని **ఇబ్రహింపట్నం, భవానిపురం, వన్ టౌన్, టూటౌన్, ఎస్.ఎస్.పురం, ఏ.ఎస్.నగర్, నున్న, గవర్నర్ పేట, సూర్యారావు పేట, కృష్ణలంక, మాచవరం, గుణదల మరియు పటమట** పోలీస్ స్టేషన్ల పరిధిలో నలుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం బహిరంగ ప్రదేశాలలో గుమిగూడరాదు, కర్రలు,రాళ్ళు మరియు యితర మారణాయుధాలు పట్టుకుని తిరగరాదు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనబడును.